మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 71
పేజీలు : 4

సోమవారం 29 సెప్టెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in


ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper, www.tmedia.net.in YouTube facebook

# తల్లిదండ్రుల్లా భావించి సేవ చేయాలి

- గ్రూప్-1 విజేతలకు సీఎం సూచన
- నియామకపత్రాలు అందజేత







**టి మీడియా, సెప్టెంబర్ 28, హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణానికి గ్రూప్- 1 ఉద్యోగాలు సాధించిన వారందరూ కంకణబద్ధులై ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ నగరాలతో పోటీపడేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వ్యాఖ్యానించారు. గ్రూప్-1లో ఎంపికైన అభ్యర్థులు శిల్పకళావేదికలో సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. 562 మందికి ఒకేసారి నియామక పత్రాలు అందించడం పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు.

**ఎంపికైన అభ్యర్థులతో ఉద్యోగ ప్రమాణం**

గ్రూప్-1 మెయిన్స్‌లో ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామక పత్రాలను అందించారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఎంపికైన అభ్యర్థులతో ఉద్యోగ ప్రమాణం చేయించారు. తెలంగాణకి ఒక పౌరుషం, చరిత్ర ఉందన్న సీఎం ?కొందరు మాత్రం తమని తాము కారణజన్ములుగా భవిస్తారని పేర్కొన్నారు. ప్రజలు వారిని నమ్మి 2 సార్లు గెలిపిస్తే? నమ్మక ద్రోహం చేశారని ?అలాంటి వారు కాలగర్భంలో కలిసిపోయారన్నారు. గతంలో ప్రశ్నాపత్రాలు జిరాక్స్ కేంద్రంలో కనిపించాయన్న రేవంత్‌రెడ్డి ?తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కమిషన్‌ని ప్రక్షాళన చేశామన్నారు. గ్రూప్-1 పోస్టుల కోసం తాము ప్రయత్నిస్తే?. కడుపులో విషం పెట్టుకున్న కొందరు ?దాన్ని ఆపేందుకు ప్రయత్నించారని విమర్శించారు.


**ప్రజలని తల్లిదండ్రుల్లా భావించి సేవ చేయాలి**

2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలో గొప్ప నగరాలతో పోటీ పడే విధంగా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రూప్-1 అభ్యర్థులకు సూచించారు. విధుల్లో నిజాయతీ, నిబద్ధతతో వ్యవహరిస్తామని సీయం ప్రమాణం చేయించారు. విధుల్లో చేరిన వారు? తమ తల్లితండ్రులను సరిగా చూసుకోవడం లేదని ఫిర్యాదు వస్తే వారి వేతనంలో 10 శాతం కోత వేస్తామన్నారు. దానిని వారి తల్లిదండ్రుల ఖాతాలో జమ చేస్తామన్నారు. కన్నవారితో పాటు ప్రజలని సొంత తల్లిదండ్రుల్లా భావించి సేవ చేయాలన్నారు. గ్రూప్-1 నియామక పత్రాలు అందుకుని విధుల్లో చేరుతున్న వారు సేవాభావంతో ముందుకు సాగాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

**రాష్ట్రాన్ని అజేయంగా నిలపడమే లక్ష్యం :**

గత పాలకులు కేవలం సొంత కుటుంబం గురించే తాపత్రయ పడ్డారని ? రాష్ట్ర సాధనకోసం త్యాగం చేసిన వారిని పట్టించుకోలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. గడచిన 40 ఏళ్లలో ఈ స్థాయిలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నియామకాలు జరగలేదని ?రాష్ట్రాన్ని అజేయంగా నిలపడమే తమ ముందున్న లక్ష్యమని పేర్కొన్నారు.

# 3 దశల్లో ఎన్నికలు



## నిర్వహణకు రూ.350 కోట్ల బడ్జెట్

**టి మీడియా, సెప్టెంబర్ 28, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు 3 దశల్లో, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు 2దశల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఎన్నికల నిర్వహణకు రూ. 350 కోట్ల బడ్జెట్?ను ప్రతిపాదించింది. ఇప్పటికే రూ. 3.08 కోట్లు ఇప్పటికే విడుదలయ్యాయి. రాష్ట్రంలో 1,67,03,163 మందిగ్రామీణఓటర్లఎన్నికల్లోపాల్గొననున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. రాష్ట్రంలోని 12,760 గ్రామ పంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలకు ప్రత్యక్షంగా, 565 మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు (ఎంపీపీలు), 31 జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలకు పరోక్షంగా ఎన్నికలు జరుగుతాయి. మొత్తం పంచాయతీల్లో వందశాతం ఎస్టీ లున్న పంచాయతీలు 1,248, షెడ్యూల్డ్ ప్రాంతాల్లోనివి 1,289, ఇతర ప్రాంతాల్లోనివి 10,223. రాష్ట్రంలో 11 గుర్తింపు పొందిన పార్టీలు, 31 నమోదు పార్టీలు తమ గుర్తులపై జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పాల్గొంటాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతాయి.

**అధికంగా మహిళా ఓటర్లే**

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని మొత్తం 1,67,03,168 మంది ఓటర్లలో 85,36,770 మంది మహిళలు, 81,65,894 మంది పురుషులు, 504 మంది ఇతరులు.

**ఎక్కువగా సమస్యాత్మక కేంద్రాలు**

రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం మొత్తం 31,377 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఇందులో 8,123 సమస్యాత్మక, 8,113 అతి సున్నిత, 515 అత్యంత సున్నితమైనవి. 1,12,720 పంచాయతీ పోలింగ్ కేంద్రాల్లో 19,774 సమస్యాత్మకం, 21,093 అతి సున్నిత, 2,324 అత్యంత సున్నితమైనవి.

**బ్యాలెట్ బాక్సుల వివరాలు**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు 37,652, పంచాయతీ ఎన్నికలకు 1,35,264 బ్యాలెట్ బాక్సులు అవసరం కాగా 1,18,547 సిద్ధం చేశారు.

**ఎన్నికల సిబ్బంది**

జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు 651 మంది, ఎంపీటీసీ ఎన్నికలకు 2,337 మంది ఆర్వోలు, 2,340 మంది ఏఆర్వోలు, 39,533 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,58,725 మంది ఇతర సిబ్బంది పాల్గొంటారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 4,956 మంది ఆర్వో మొదటి దశ, 14,407 మంది ఆర్వో రెండో దశ, 79,798 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,03,318 మంది ఇతర సిబ్బంది పాల్గొంటారు.

**మూడు దశల్లో ఎన్నికలు**


పంచాయతీ ఎన్నికలు మొదటి దశలో 41 మండలాల్లోని 1,098 చోట్ల జరుగుతాయి. ఇక్కడ 9,324 వార్డులున్నాయి. రెండో దశలో 272 మండలాల్లోని 5,910 గ్రామాల్లో నిర్వహిస్తారు. 52,190 వార్డులున్నాయి. మూడో దశలో 252 మండలాల్లోని 5,752 గ్రామాల్లో చేపడతారు. ఇక్కడ 51,020 వార్డులున్నాయి. మొదటి దశలో 290 జడ్పీటీసీలు, 2,977 ఎంపీటీసీలు, రెండో దశలో 275 జడ్పీటీసీలు, 2,786 ఎంపీటీసీల్లో ఎన్నికలు జరుగుతాయి.

**జీవో జారీ చేసిన ప్రభుత్వం :**

స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ సర్కార్? కసరత్తు వేగవంతం చేసింది. ఈ దిశగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై బీసీ సంక్షేమశాఖ జీవోనువిడుదల చేసింది. డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫార్సు మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జీవో నంబర్ 9ను జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఉన్న 50% పరిమితిని ఎత్తివేసి, బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వ ఉత్తర్వులు(జీవో) ఇవ్వాలని ఇటీవల కేబినెట్? నిర్ణయించిన సంగతి తెలిసిందే. మరోవైపు సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు జరగాలని హైకోర్టు గడువు నిర్దేశించినందున దానికి అనుగుణంగా 42% బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం జీవో జారీ చేసింది.

# ప్రజలకు దగ్గరగా నాయకులు

- మంచి-చెడులు వివరించాలి
- సీఎం టెలీకాన్ఫరెన్స్



**టి మీడియా, సెప్టెంబర్ 28,అమరావతి బ్యూరో :**

కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా విద్యుత్ కొనుగోళ్లల్లో దాదాపు 1000 కోట్ల రూపాయలు ఆదా చేసినందున, ఆ మేరకు రానున్న కాలంలో ప్రజలపై 1000 కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేసిందని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన అసమర్థ విధానాల వల్ల ప్రజలపై విద్యుత్ ఛార్జీల రూపంలో భారం పడిందని మండిపడ్డారు. 15 నెలల కాలంలో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టడంతో పాటు అనేక సమస్యలను పరిష్కరించామని వెల్లడించారు. నేడు తక్కువ ధరకే విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామన్నారు. పార్టీ కార్యకర్తలైనా, నాయకులైనా ప్రజలకు ఎప్పుడూ దగ్గరగా ఉంటూ మంచి చెడులను వివరించాలని దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరని హితవు పలికారు. 11 మంది వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా, అదే పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు మాత్రం సభకు రావటం ఏం ద్వంద్వ వైఖరి డ్రామా అని చంద్రబాబు నిలదీశారు. సూపర్ సిక్స్ సహా అనేక మేనిఫెస్టో హామీలను నెరవేర్చామని గుర్తు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి జరుగుతుందని, దేశంలో ఇదొక నూతన అధ్యాయమని కొనియాడారు. జీఎస్టీ సంస్కరణలతో ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ మార్పులను ప్రజలకు వివరించి చెప్పాలని సూచించారు. కనీసం రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. కూటమి పార్టీలు ఉమ్మడిగా జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారాన్ని నిర్వహించాలని చంద్రబాబు నేతలకు స్పష్టం చేశారు. పారిశ్రామిక, ఆటో మొబైల్, ఫార్మా, వంటి కంపెనీలకు జీఎస్టీ సంస్కరణలతో మేలు జరుగుతుందని వివరించారు. టూ వీలర్, ఏసీలు, కార్లు వంటి ఇంటి వస్తువుల ధరలు తగ్గుతాయన్నారు. ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువుల రేటు తగ్గాయని, రోగులు వాడే మందులపై జీఎస్టీ లేదన్నారు. ప్రధాని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని గుర్తు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు 8 వేల కోట్ల మేర లబ్ది జరగుతుందని తెలిపారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయం తగ్గినా సంస్కరణల వల్ల ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని అభిప్రాయపడ్డారు. సుపరిపాలన కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏం చేశామో వివరించామని, అదే తరహాలో జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యకర్తల భాగస్వామ్యంతో యోగా డే సక్సెస్ అయిందని, ఇప్పుడు జీఎస్టీ ఉత్సవ్?ను సక్సెస్ చేయాలని కోరారు. తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

# కనికరం కరవు

- నష్టం రూ.344.80 కోట్లు
- పరిహారం రూ.10 కోట్లు
- కామారెడ్డి వరదలకు నెల రోజులు



**టీ మీడియా, సెప్టెంబర్ 28, కామారెడ్డి :**

కామారెడ్డి జిల్లాలో భారీ వర్షం విధ్వంసం సృష్టించి నెలరోజులు పూర్తయింది. ఇప్పటికైనా తమపై కనికరం చూపాలని ప్రజలు, రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. గత నెల 27వ తేదీన కామారెడ్డి పట్టణంలోని పలు కాలనీలను వరదు ముంచెత్తింది. జిల్లా వ్యాప్తంగా రోడ్లు చాలా వరకు ధ్వంసమయ్యాయి. చెరువులు ఎక్కడికక్కడ తెగిపోయాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు రూ. 344.80 కోట్ల నష్టం వాటిల్లింది. కాగా ఇప్పటివరకు కేవలం రూ. 10 కోట్లు ఎన్డీఆర్?ఎఫ్? నిధులే మంజూరయ్యాయి. ఈ నిధుల ద్వారా కొన్ని తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.

**రైతుల్లో ఆందోళన**

జిల్లాలో తొలుత 50,000 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అయితే ప్రభుత్వానికి పంపిన తుది నివేదికలో 27,788 ఎకరాలు ఈ వరదల బారిన పడ్డట్టు పేర్కొన్నారు. దీనిలో 26,406 మంది రైతులు నష్టపోయారని తెలిపారు. వీటిలో 670 ఎకరాల పంట పొలాల్లో ఇసుక మేట వేసినట్లు లెక్కకట్టారు. వాటిలో లింగంపేట మండలంలో కొందరి పొలాల్లోని ఇసుకను ఉపాధి హామీ పథకం కింద తొలగించారు. ఇంత వరకు అన్నదాతలకు ఎలాంటి పరిహారం ప్రకటించలేదు. దీంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. జిల్లా వ్యాప్తంగా 200 చెరువులకు నష్టం కలిగింది. వీటిని పునరుద్ధరించడానికి సుమారు రూ. 35.84 కోట్లు అవుతుందని అధికారులు ప్రతిపాదించారు.


**ఇంతవరకూ అమలు కాలేదు**

కామారెడ్డికి జిల్లా కేంద్రానికి వచ్చే అన్ని వైపులా రోడ్లు ధ్వంసం అయ్యాయి. వరదలు వచ్చి నెల రోజులు

మిగతా 4లో..

# తొక్కిసలాటపై హైకోర్టుకు టీవీకే

- 40కు చేరిన మృతుల సంఖ్య



**టీ మీడియా, సెప్టెంబర్ 28,కరూర్ :**

తమిళనాడులో కరూర్? తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలని కోరుతూ తమిళగ వెట్రి కళగం పార్టీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. సీబీఐ లేదా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని పిటిషన్?ను దాఖలు చేసింది. ఈ ఘటనలో కుట్ర కోణం ఉందని ఆరోపించింది. మరోవైపు టీవీకే అధినేత విజయ్ ఇంటి వద్ద భారీ భద్రతను పెంచారు. ఇదిలా ఉండగా తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 40కు చేరింది. శనివారం విజయ్ నిర్వహించిన ర్యాలీలో గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు రువ్వడం, పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం వల్లే ఈ ఘటన జరిగినట్లు టీవీకే పేర్కొంది. ఈ ఘటనపై విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా సీబీఐకి అప్పగించాలని కోరనున్నట్లు టీవీకే న్యాయవాది ఎస్? అరివళగన్ చెప్పారు. ఘటనలో కుట్ర కోణం ఉందనేందుకు స్థానిక ప్రజల నుంచి తమకు విశ్వసనీయ సమాచారం ఉందని తెలిపారు. దీనికి సంబంధించి కొన్ని సీసీటీవీ దృశ్యాలు కూడా ఉన్నట్లు తెలిపారు. ర్యాలీలో నిబంధనలను ఉల్లంఘించారంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరోపణలను అరివళగన్ తోసిపుచ్చారు. గత రెండు నెలలుగా పలు ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించగా, ఎక్కడా ఇలాంటి ఘటనలు జరగలేదని పేర్కొన్నారు. కానీ, కరూర్‌లోనే తొక్కిసలాట జరగడంపై సందేహాలు ఉన్నట్లు చెప్పారు. అయితే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దండపాణి నివాసానికి వెళ్లి విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అభ్యర్థనను అంగీకరిస్తూ సోమవారం(సెప్టెంబర్ 29) మధ్యాహ్నం 2:15 గంటలకు హైకోర్టులోని మధురై బెంచ్?కు కేసు విచారణకు వస్తుందని తెలిపారు. టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ నిర్మల్ కుమార్ కూడా ఇదే విషయాన్ని మీడియాకు తెలియజేశారు. అధికారికంగా ప్రకటిస్తామని కూడా తెలిపారు.

**విజయ్ ఇంటి వద్ద అదనపు భద్రత**

తొక్కిసలాట తర్వాత ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు నీలంకరాయ్?లోని విజయ్ ఇంటి వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. 20మంది సీఆర్?పీఎఫ్? పోలీసలను మోహరించారు. కేంద్రం ఇప్పటికే విజయ్?కు వై కేటగిరీ భద్రతను కల్పిస్తోంది. విజయ్ ఇంటి దగ్గర రోడ్డుకు ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేయగా, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నేతృత్వంలో 20 మందికి పైగా పోలీసులు భద్రత కల్పిస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆయన ఇంటి చుట్టూ అదనపు పోలీసు అధికారులను మోహరించారు. విజయ్ ఇల్లు ఉన్న ప్రాంతానికి అనుమానాస్పదంగా ఎవరైనా వస్తే వారిని ప్రశ్నించాలని పోలీసులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, విజయ్ ఇంటికి అదనపు భద్రత కల్పించడానికి, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సాయుధ సీఆర్?పీఎఫ్ పారామిలిటరీ సిబ్బందిని మోహరించారు.

**40కు చేరిన మృతుల సంఖ్య**

ఇదిలా ఉండగా తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య 40కి పెరిగింది. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన క్షతగాత్రులకు చికిత్స అందుతోంది. శవపరీక్షలు పూర్తైన మృతదేహాలను వారి బంధువులకు అప్పగించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 30 భౌతిక కాయాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. క్షతగాత్రుల్లో 26మంది డిశ్చార్జ్ కాగా మరో 67 మంది వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సెంథిల్ కుమార్ వివరించారు. వారిలో ఒకరిని మధురై వైద్య కళాశాలకు తరలించినట్లు చెప్పారు.

# ఎంజీబీఎస్ నుంచి బస్సు సర్వీసులు ప్రారంభం

## ప్రయాణికులతో కళకళలాడుతున్న బస్టాండ్

**టి మీడియా, సెప్టెంబర్ 28, హైదరాబాద్ బ్యూరో :**
మూసీ నదికి వరద ఉధ్ధృతి తగ్గింది. దీంతో ఎంజీబీఎస్? నుంచి బస్సు సర్వీసులు ప్రారంభమయ్యాయి. శనివారం కురిసిన వర్షానికి ఎంజీబీఎస్?లో పేరుకుపోయిన బురదను ఈ ఉదయం నుంచి సిబ్బంది తొలగించారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. బస్టాండ్?లో వరద కారణంగా శనివారం ఊర్లకు వెళ్లలేకపోయిన ప్రయాణికులు, తాజాగా సర్వీసులు ప్రారంభం కావడంతో ఇప్పుడు బయలు దేరుతున్నారు. ప్రస్తుతం బస్టాండ్? ప్రయాణికులతో కళకళలాడుతోంది.



### ఎంజీబీఎస్ తేరుకుంటోంది

ఇక్కడికి వచ్చే మార్గంలోని శివాజీ బ్రిడ్జి, ఎంజీబీఎస్?లోని ప్లాట్?ఫాం 56, 58, 60 వద్ద బురద భారీగా పేరుకుపోయింది. దీన్ని తొలగించేందుకు ఆర్టీసీ సిబ్బంది శ్రమిస్తున్నారు. బురద శుభ్రం చేసిన తర్వాత మధ్యాహ్నం నుంచి ఇక్కడికి బస్సులను అనుమతించే అవకాశముంది. పలు ప్రాంతాల నుంచి జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. ప్రయాణికులు పికప్ పాయింట్ల వద్దకు వెళ్లాలని ఆర్టీసీ సిబ్బంది సూచిస్తున్నారు. ఆరాంఘర్, ఎల్బీనగర్, ఉప్పల్, జేబీఎస్ నుంచి జిల్లాలకు బస్సులు నడుస్తున్నాయి. రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు పికప్ పాయింట్ల వద్దకు వెళ్లాలని అధికారులు చెబుతున్నారు.

### భారీ వరద రావడంతో

ప్రస్తుతం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి కలిపి 4,847 క్యూసెక్కుల నీటిని మూసీలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. శుక్రవారం రాత్రి అత్యధికంగా జంట జలాశయాల నుంచి 36 వేల క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేశారు. జంట జలాశయాలకు ఎగువ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో తగ్గడంతో అవుట్ ఫ్లోను అధికారులు తగ్గించారు. ఉస్మాన్ సాగర్‌కు 1100 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోంది. ఇక్కడి నుంచి 884 క్యూసెక్కుల నీటిని మూసీకి విడుదల చేస్తున్నారు. హిమాయత్ సాగర్‌కు 4 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ఇక్కడి నుంచి 3,963 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి విడుదలవుతున్న అవుట్ ఫ్లో తగ్గడంతో మూసీ పరివాహక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇళ్లలోకి బురద చేరడంతో శుభ్రం చేసుకుంటున్నారు.

### ఒకేసారి వరద పోటెత్తడంతో

శనివారం కురిసిన వర్షానికి మూసీకి ఒకేసారి వరద పోటెత్తింది. 35 వేల క్యూసెక్కుల వరద రావడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కుమన్నారు. ఈసీ, మూసీకి వరద తాకిడి పెరగడంతో జలమండలి అధికారులు అప్రమత్తమై ఉస్మాన్‌సాగర్ 12, హిమాయత్‌సాగర్ 9 గేట్లను ఎత్తి 35 వేల క్యూసెక్కులకు పైగా నీరు మూసీ నదిలోకి విడుదల చేశారు. ఒకేసారి అంత పెద్ద మొత్తంలో నదిలోకి ప్రవాహం పోటెత్తడంతో పరివాహక ప్రాంతాల్లోని రోడ్లు, వంతెనలు, కాలనీలు నీట మునిగాయి. ఈ ప్రభావం బాపూఘాట్ నుంచి మూసారాంబాగ్ వరకు తీవ్రంగా కనిపించింది. మూసానగర్, రసూల్‌పురా, వినాయక వీధి, శంకర్‌నగర్‌లలో వందల ఇళ్లు నీట మునిగాయి.

మూసీ వరదల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న 600 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. చాదర్‌ఘాట్, ముసారాంబాగ్ వంతెనలపై వాహన రాకపోకలను నిలిపేశారు. మూసీ బ్రిడ్జిలను తాకుతూ వరద ప్రవహిస్తోంది. వంతెనపై స్లాబ్ వేసేందుకు ఏర్పాటు చేసిన ఇనుప సెంట్రింగ్ భారీ శబ్దాలతో కొట్టుకుపోయింది. సుమారు రూ.కోటిన్నర నష్టం వాటిల్లిందని వంతెన నిర్మాణ సూపర్‌వైజర్ తెలిపారు.



## ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ప్రారంభం

**టీ మీడియా, సెప్టెంబర్ 28, మేడ్చల్:**
కొంపల్లి మున్సిపాలిటీ ఫెయిర్ మౌంట్ స్క్వేర్ నందు పటోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "యూని ప్లానెట్" ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎంపీ ఈటెల రాజేందర్ , ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, ఆంధ్రప్రదేశ్ వైసీపీ నాయకులు బైరెడ్డి సందీప్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విదేశీ విద్యపై రోజురోజుకు పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని విద్యా – ఉపాధి వైపుగాయువతదృష్టిసరిస్తున్నారని, మన దేశ యువత ఎక్కడ విద్యనభ్యసించినా మన దేశాభివృద్ధికై, యువతకు ఉపాధివైపుగా సేవలందించాలన్నారు.ఈ కార్యక్రమంలో యూని ప్లానెట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ మార్గంలో రాష్ట్ర ప్రభుత్వం

- పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**టీ మీడియా, సెప్టెంబర్28,సింగరేణి(కారేపల్లి):**
రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, పేదల సంక్షేమ మార్గం నడుస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. కారేపల్లి మండలంలో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల స్వంతింటి కల ఇందిరమ్మ ఇంటితో సాకారం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హాయాంలో 10 ఏండ్లు ఎదురు చూచిన అర్హుల్కెన వారికి డబల్ బెడ్ రూమ్ అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని పేదలను గుర్తించి వారికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయటమే కాక బిల్లులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుందన్నారు. ఆకాలవర్షాలతో నష్టపోయిన రైతుల పంటలను సర్వే చేయించి వారికి పరిహారం ఇవ్వటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాసిరకమైన బతుకమ్మ చీరలను పంపిణి చేసిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అడపడుచులు అనందించేలా నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. ప్రజాశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత సృష్టిస్తుందని దానిని అధికమించటానికి రాష్ట్రం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు పోతుందన్నారు.



### అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

సింగరేణి మండలం బీటీ రోడ్ల పనులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన చేశారు. భాగ్యనగర్‌తండా నుండి పోలంపల్లి వరకు రూ.80 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు, భజ్యాతండా- గిద్దవారిగూడెం వరకు రూ.170 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పనులు నాణ్యత లోపాలు లేకుండా గ్రామస్తులు పర్యవేక్షించాలని కోరారు.ఈకార్యక్రమంలో సోసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీడీవో పి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, బానోత్ రాంమూర్తి, బానోత్ దేవ్లానాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, పెద్దబోయిన ఉమాశంకర్, ఆలోత్ ఈశ్వరీనందరాజ్, బానోత్ రూప్లా, అజ్మీర ఈర్యా, కిలారి అప్పారావు, దారావత్ హేమలత బాలాజీ, అజ్మీర హేమ్లానాయక్, హట్కర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం

- పాల్గొన్న కారేపల్లి ఎస్సై. సాయిన్ని నవిత

**టీ మీడియా, సెప్టెంబర్ 28, సింగరేణి (కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ దేవాలయంలో శరన్నవరాత్రుల భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అలంకరణలతో అమ్మవారిని అర్చకులు శాస్త్రోక్తంగా అభిషేకాలు చేసి భక్తులకు దర్శనం కల్పించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.కారేపల్లి ఎస్సై .సాయిన్ని నవిత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదంగా మహా అన్నదానం నిర్వహించగా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో భక్తుల సందోహంతో సందడిగా మారింది. స్థానిక విగ్రహ దాతలు తోకల లింగయ్య- సుభద్ర దంపతులు కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. అన్నదానం అనంతరం భక్తులు అమ్మవారి కటాక్షం కోసం ప్రత్యేకంగా పూజలు చేశారు. ఆలయానికి శ్రద్ధాభక్తులతో విచ్చేసిన భక్తులు శుభఫలితాలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర నరసింహారావు, ఎర్ర ప్రవీణ్, చౌదరపు రమేష్, ఓరుగంటి రాజు, సుందర్ మనీయార్,గూడెల్లి శ్రీనివాసరావు, వైభవ్ మనియర్-వందన దంపతులు, బుచ్చిబాబు- సునంద దంపతులు, బాలాజీ- ఉషా దంపతులు, కేశ. కుసుమకుమారి, లావణ్య, కవిత, మాధవి, లత తదితరులు పాల్గొన్నారు.





# ఏజన్సీ సమస్యలు పట్టని ప్రభుత్వం

- అధ్వానంగా రహదారులతో అవస్థలు
- సమస్యలపై సీపీఐ(ఎం) పాదయాత్ర

**టీ మీడియా, సెప్టెంబర్ 28, సింగరేణి (కారేపల్లి):**
ఏజన్సీ ప్రాంతాలలో సమస్యలు ప్రభుత్వాని పట్టటం లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు విమర్శించారు.మాణిక్యారం ఉమ్మడి గ్రామపంచాయతీలో సమస్యలపై ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. మొట్లగూడెం నుండి మాణిక్యారంవరకుపాదయాత్రసాగింది.మాణిక్యారం,చింతలపాడు, మొట్లగూడెం, కొత్తగుంపు గ్రామాల్లో సమస్యలని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రహదారి, రైల్వే అండర్ బ్రిడ్జీలో నిల్వ నీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు పాదయాత్ర బృందానికి తెలిపారు.ఈసందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ మాణిక్యారం- మొట్లగూడెం గ్రామాల మధ్య ఆరు కిలోమీటర్ల రహదారి అసంపూర్తిగా మిగిలి అవస్థలు పాలు చేస్తుందన్నారు. ఈ రహదారికి ఫారెస్టు అనుమతుల ఆటంకం, బిల్లులు చెల్లింపుల జాప్యం వంటి కారణాలతో నిలిచిపోతూ వస్తుందన్నారు. 15 ఏండ్లుగా ఈ రహదారి పనులు సాగటం లేదన్నారు. ప్రస్తుతం కంకర వేసి బీటీ ఆగి పోయిందన్నారు. రైల్వే శాఖ కారేపల్లి- చీమలపాడు రైల్వే ట్రాక్ చింతలపాడు వద్ద ఉన్న రైల్వే గేటు ను తొలగించి అండర్ బ్రిడ్జీ నిర్మాణం చేసిందన్నారు. ఈ బ్రిడ్జీతో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు మరింత బాధలు తప్పటం లేదన్నారు. వర్షాకాలంలో నిరంతరంగా అండర్ రైల్వే బ్రిడ్జీలో నీరు నిల్వ ఉండి రాక పోకలు సాగటం లేదన్నారు. ప్రయాణికులతో పాటు చేను పనులకు వెళ్లటానికి రైతులు నడుము లోతు నీటిలో నుండి వెళ్ళాల్సి వస్తుందని తెలిపారు. గతంలో అండర్ బ్రిడ్జి నీటిలో పడి బాలుడు మృతి చెందిన ఘటన ఉందన్నారు. బ్రిడ్జీలో నీరు నిల్వ లేకుండా రైల్వే శాఖ చూడాలన్నారు. ఊట్కూర్- ఎర్రబోడు- గాదెపాడు ఆర్టీసీ బస్ నిలిపివేశారని దానిని పునరుద్దించాలని డిమాండ్ చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఏజన్సీలో ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలపై స్పందించి పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం కాకుంటే బాధిత గ్రామాల ప్రజలను సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్, దారావత్ వినోద్, సీపీఐ(ఎం) మండల నాయకులు కే.ఉమావతి, కరపటి సీతారాములు, పోతర్ల నాగేశ్వరరావు, భూక్యా ఈర్యా, గుగులోత్ బాబురావు, వాంకుడోత్ సతీష్, దూడా రాములు, వాంకుడోత్ బాబురావు, భూక్యా నాగేశ్వరరావు, వల్లపు లింగయ్య, రమేష్, రాజమ్మ, వీరమ్మ, సునిత, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.






## ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా ,సెప్టెంబరు 28, పెబ్బేరు:**
ఆదివారంపెబ్బేరు మున్సిపాలిటీలోని డబల్ బెడ్ రూమ్ కాలనీకి గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజా ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజల కోరిక మేరకు ఐమాక్స్ లైట్ కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులను కోరగా నాయకులు వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా 2 లక్షల విలువ గల ఐమాక్స్ లైట్స్ ఏర్పాటుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కాంగ్రెస్ నాయకులకు డబల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అక్కి అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ భాను ప్రకాష్ రెడ్డి డైరెక్టర్ రామన్ గౌడు కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన మాజీ మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా. సెప్టెంబరు 28. పెబ్బేరు :**
ఆదివారం పెబ్బేరు పట్టణ పరిధిలోని ఒకటో వార్డులో నివసిస్తున్న దేవరపల్లి చిన్నమ్మ గంధం దొరబాబుకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించి వారి ఇంటికి వెళ్లి అందించి వారి ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్న మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకపోయినా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్టాల్లో తోడుగా ఉన్నటువంటి ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సంతోష్ సిద్ధి సురేష్ నరేందర్ నాగన్న సిద్ధి నాగన్న సిద్ధిరాములు మాదాపురం శ్రీను దేవరపల్లి కురుమన్న చిన్న మొగులన్న పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అందరూ గిరిజనులే.. రిజర్వేషన్ మాత్రం బీసీలకు

**టీ మీడియా, సెప్టెంబర్ 28,కుభీర్ :**
నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు గందరగోళానికి దారి తీశాయి. మండలంలోని ఫకీర్ నాయక్ తండా, దావూజీ నాయక్ తండా రెండింటిలో 100 శాతం గిరిజనులు ఉన్నారు. అయినప్పటికీ రిజర్వేషన్ మాత్రం బిసి జనరల్‌కు కేటాయించారు. ఈ పరిణామం గిరిజన తండావాసులను విస్మయానికి గురిచేసింది. ఒక్కరంటే ఒక్కరు కూడా బీసీలు లేని గిరిజన తండాల జీపిలకు బీసీ రిజర్వేషన్ కేటాయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఫకీర్ నాయక్ తండాలో 1483 మంది గిరిజన జనాభా ఉంది. దావూజీ నాయక్ తండాలో జనాభా 830 గిరిజనులు, 563 ఓటర్లు ఉన్నారు. ఏ ప్రాతిపదికన ఒక్కరు కూడా బీసీలు లేని గిరిజన తండాల జీపిలలో బీసీ రిజర్వేషన్ రావడం పట్ల ఆ గిరిజన గ్రామాల ప్రజలు ఆందోళనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార పగ్గాలు చేపట్టిన అనంతరం గిరిజనులు అభివృద్ధిలోకి రావాలని దృఢ సంకల్పంతో టిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన తండాలను జీపీలుగా ఏర్పాటు చేసి నాయకులుగా ఎదిగేందుకు తమకు అవకాశం కల్పించిన కేసీఆర్ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై స్పందించి వెంటనే ఎస్టీ రిజర్వేషన్‌ను కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో గిరిజన నాయకులు, గిరిజనులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షకు వెనుకాడేది లేదని మాజీ సర్పంచ్ గోపీచంద్ జాదవ్, నాయకులు జాదవ్, రాథోడ్ కంంటేష్, ఆ గ్రామాల ప్రజలు హెచ్చరించారు.



## ఆదర్శంగాభగత్ సింగ్ పోరాట స్ఫూర్తి

**టి మీడియా, సెప్టెంబర్ 28, పినపాక ప్రతినిధి:**
భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి పిలుపునిచ్చారు. ఆదివారం అశ్వాపురం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా, ఆయన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పవన్ సాయిమాట్లాడుతూ, సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన భగత్ సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో స్వాతంత్ర్యపోరాటానికే వన్నెతెచ్చారని, దేశాన్ని ఉత్తేజింపజేశారని,తన 13వ యేటనే దేశస్వాతంత్ర్యోద్యమానికి ప్రభావితు డైస్వాతంత్ర్యోద్యమంలో యువవిప్లవోద్యమానికి తెరలేపారన్నారు. 1 దేశం కోసం ఉరికంబమెక్కి ప్రాణాలర్పించి చరిత్రలో నిలిచిపోయి దేశానికే ఆదర్శప్రాయుడయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండలం నాయకులు, చింతల రమేష్, ఈనపల్లి గణేష్, బానోత్ వివేక్, బానోత్ సాయి ప్రణీత్, సోమనబోయిన రాము, గోకినపల్లి ఆది, రాగం అశోక్, సోడే గోపి పాల్గొన్నారు.




## కమిటీ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**టీ మీడియా, సెప్టెంబర్ 28, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ చింతల్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలో ఎటువంటి సమస్య ఉన్న తెలియజేయాలని కమిటీ సభ్యులకు తెలియజేశారు. కాలనీలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణారెడ్డి జనరల్ సెక్రెటరీ రామకృష్ణ కోశాధికారి సత్తయ్య గౌడ్ వైస్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి కమిటీ మెంబర్స్ బాలకృష్ణారెడ్డి శ్రీరామ్ మూర్తి శ్రీకాంత్ రెడ్డి రాఘవేందర్ గౌడ్ పరమేష్ పురుషోత్తం రెడ్డి దేవేందర్ రెడ్డి రాజ్ కుమార్ సదానంద్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## దగ్ధమైన ఇంటిని సందర్శన

**టీ మీడియా ,సెప్టెంబర్ 28 ,వనపర్తి బ్యూరో :**
ఆదివారం చిన్నంబావి మండలంలోని లక్ష్మీ పల్లి గ్రామంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు మేకలశేకర్ యాదవ్ బంధువుల ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధం కావడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ ఆధ్వర్యంలో లక్ష్మీ పల్లి గ్రామానికి చేరుకొని ప్రమాదం జరిగిన కారణాలను తెలుసుకొని కాలిపోయిన ఇంటిని సామాగ్రిని పూర్తిగా పరిశీలించడం జరిగింది. ఇంట్లో బీరువా బీరువాలో ఉన్న డబ్బులు పేపర్లు బట్టలు విలువైన సామాగ్రి పూర్తిగా దగ్ధమైందని అలాగే బయట రూములో కంప్యూటర్ సిస్టం సిపియు టీవీ వంట సామాగ్రి పూర్తిగా దగ్ధమైపోయిన పరిస్థితిని చూసి చలించిపోయారు, వెంటనే చిన్నంబావి తాసిల్దార్ కు ఫోన్ చేసి ప్రమాదవశాత్తు కాలిపోయి పూర్తిగా ఆస్తి నష్టం సంభవించి కట్టుబట్టలతో మిగిలిన సంబంధిత ఇంటిని ప్రభుత్వం తరఫున వెంటనే పరిశీలించి నష్టం అంచనా వేసి ప్రభుత్వం తరఫునుంచి నష్టపరిహారం అందే విధంగా ప్రయత్నం చేయాలని సూచించగా వారు సోమవారం ఉదయం తాసిల్దార్ కార్యాలయం నుండి బృందాన్ని పంపిస్తామని తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు ఇంట్లోని వస్తువులు పూర్తి దగ్ధమైనా అభద్రతాభావానికి గురి కావద్దని ధైర్యంతో ఉండాలని భారతీయ జనతా పార్టీ మీకు అండగా ఉంటుందని పార్టీతో పాటు ప్రభుత్వం తరఫున మాట్లాడి మీకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. పరిశీలించిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు ఉన్నారు.



## వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం

**టి మీడియా, సెప్టెంబర్ 28,పినపాక ప్రతినిధి:**
లైన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వృద్ధులకు మధుమేహం, రక్తపోటు పరీక్షలు ఇతర సాధారణ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. మదుమేహం, బీపీ ఉన్న వారికి పలు జాగ్రత్తలు సూచించి మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య రక్షణకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్, డాక్టర్ బి వి సత్యనారాయణ, గుర్రం నాగేశ్వరరావు, ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమ నిర్వాహకులు షహనాజ్ బేగం మహరాజ్ దంపతులు, వృద్ధులు పాల్గొన్నారు.






## దసరా నవరాత్రి వేడుకలు

**టీ మీడియా, సెప్టెంబర్ 28, మేడ్చల్:**
సూరారం కాలనీ జై దుర్గ భవాని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి వేడుకల్లో భాగంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ నాయకులు లక్మన్ ఈ కార్యక్రమంలో జై దుర్గ భవాని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వెంకటస్వామి పాల యాదగిరి గారు, శ్రీనివాస్ తుఫాన్ దొర బాబు , పద్మశాలి శ్రీనివాస్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతించిన మూసీ



- సొంతింటికి బస్తీ వాసులు

**టి మీడియా, సెప్టెంబర్ 28, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్‌ను హడలెత్తించిన మూసీ నది ప్రవాహం సాధారణ స్థితికి చేరుకుంది. మూసీ నది పరివాహకంలోని చుట్టు పక్కల ఉన్న బస్తీల ప్రజలు పునరావాస కేంద్రాల నుంచి సొంతిళ్లకు చేరుకుంటున్నారు. వరదలో మునిగిన తమ ఇళ్లను శుభ్రం చేసుకుంటున్నారు. పలు ప్రాంతాల్లో ఇళ్లలోని సామగ్రి, ఫర్నీచర్? ధ్వంసం అయ్యాయి. చాదర్?ఘాట్?లో లెవల్? వంతెనపై భారీగా బురద, చెత్తా చెదారం పేరుకుపోయింది. మూసారాంబాగ్? వద్ద లోయర్? బ్రిడ్జిపైనా మూసీ వరద సృష్టించిన బీభత్సం కళ్లకు కడుతోంది. చాదర్?ఘాట్? బ్రిడ్జి రెయిలింగ్? తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోగా, అధికారులు పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు. మూసారాంబాగ్? వద్ద సైతం ఇదే పరిస్థితి ఉండగా పెద్ద ఎత్తున మరమ్మతులు చేస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మలక్?పేట్? ఎమ్మెల్యే అహ్మద్? బలాల పర్యటించారు. శానిటేషన్? పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఉప్పల్? భగాయత్? సమీపంలో మూసీ ప్రవాహం క్రమంగా తగ్గుముఖం పట్టింది. వాటర్? ప్రెజర్?తో క్లీనింగ్? చేయిస్తూ దోమలు, అంటువ్యాధుల నివారణకు శానిటేషన్? చేశారు. ఇంకా కొన్ని ప్రాంతాలు మురికిలోనే ఉన్నాయి.

**35 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం**

శనివారం కురిసిన వర్షానికి మూసీ నదికి ఒకేసారి 35 వేల క్యూసెక్కుల వరద రావడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. భారీ వరద ముంచెత్తడంతో మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అంతా బిక్కుబిక్కుమన్నారు. ఉస్మాన్?సాగర్? 12, హిమాయత్?సాగర్? 9 గేట్లను ఎత్తి 35 వేల క్యూసెక్కులకు పైగా నీరు మూసీ నదిలోకి వరద నీటిని విడుదల చేశారు. దీంతో ఒకేసారి అంత పెద్ద మొత్తంలో నదిలోకి ప్రవాహం పోటెత్తడంతో పరివాహక ప్రాంతాల్లోని రోడ్లు, వంతెనలు, కాలనీలు అన్నీ నీట మునిగాయి. ఈ ప్రభావం బాపూఘాట్? నుంచి మూసారాంబాగ్? వరకు తీవ్రంగా కనిపించింది. మూసానగర్, రసూల్‌పురా, వినాయక వీధి, శంకర్‌నగర్‌లలో వందల ఇళ్లు నీట మునిగి నానా ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లోని 600 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. చాదర్?ఘాట్?, మూసారాంబాగ్? వంతెనలపై వాహన రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. వరద ప్రవహించే క్రమంలో మూసీ బ్రిడ్జిలను తాకుతూ వరద ప్రవహించింది. వంతెనపై స్లాబ్? వేసేందుకు ఏర్పాటు చేసిన ఇనుప సెంట్రింగ్? భారీ శబ్దాలతో కొట్టుకుపోయింది. ఇప్పుడు కాస్త మూసీ నదిలో వరద తగ్గుముఖం పట్టడంతో జనాభాలు ఒక్కొక్కరు సొంతిళ్లకు వెళుతున్నారు.



## ఎన్నికల బరిలో ధర్మ సమాజ్ పార్టీ పోటీ

- జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ

**టీ మీడియా సెప్టెంబర్ 28 వనపర్తి బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల స్థానాల రిజర్వేషన్ల ప్రక్రియ కేటాయింపు ముగిసిన, అనంతరం నేడు వనపర్తి జిల్లా,ఎన్నికల సమీక్ష సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో,మండలాల్లో పోటీ చేస్తుందని ఎన్నికల యుద్ధానికి పార్టీ నాయకులు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని తెలియజేశారు. అలాగే వివిధ మండలాల ఎన్నికల ఇన్చార్జి బాధ్యతలు పార్టీ నాయకులకు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిబంకలఎల్లయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి చిన్నపాగఅశోక్, ఎల్లస్వామి, నత్తి సుధాకర్ మహారాజ్, ఈశ్వర్ మహారాజ్, మన్నెం నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్

- సిపిఐ నేతలు

**టీ మీడియా సెప్టెంబర్ 28 వనపర్తి బ్యూరో :**



దేశ స్వాతంత్రం, సమసమాజ ఆశయం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజల కోసం పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. వనపర్తి సిపిఐ ఆఫీస్ వద్ద షాహిద్ భగత్ సింగ్ 118 వ జయంతిని నిర్వహించారు . చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి శివ తదితరులు మాట్లాడారు. 23 ఏళ్ల వయసులో స్వాతంత్రం కోసం భగత్ సింగ్ పోరాడారన్నారు. బ్రిటీష్ పార్లమెంటులో పొగ బాంబులు వేసి స్వాతంత్రం నా జన్మ హక్కు అని నినదించిన అసమాన ధైర్యశాలి భగత్సింగ్ అన్నారు. ప్రజలు ఎన్నో సమస్యలతో బాధపడుతూ ఉన్నారని వాటి పరిష్కారానికి పోరాడాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, గోపాల్, గోపాలకృష్ణ, జయమ్మ శిరీష జయ శ్రీ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఫలితాలలో నిరుపేద విద్యార్థి సత్తా

**టీ మీడియా, సెప్టెంబర్ 28, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన కుమ్మరి లక్ష్మణ్ కుమారుడు కుమ్మరి మనోహర్ ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు. బీడీ కార్మికుల కుటుంబంలో పుట్టినప్పటికీ చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి చదివే తన లక్ష్యంగా చదువుపై శ్రద్ధను విడకుండా తన చదువు మొత్తం కూడా ప్రభుత్వ పాఠశాలలోనే ప్రభుత్వ కళాశాలలోనే కొనసాగిస్తున్నప్పటికీ తన ఆత్మవిశ్వాసంతో పట్టు వదలని విక్రమార్కుడిలా ఉండి తన జీవిత ఆశయం పై లక్ష్యాన్ని పెట్టి 2016 లో సెంట్రల్ పాయింట్స్ మెయిన్ గా విధులను నిర్వహిస్తూ టీచర్ ఉద్యోగానికి సిద్ధమై 2018లో ఎస్జిటి గా ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ఇటీవల ఎస్ ఏ సోషల్ గా పదోన్నతి పొంది చివరకు గ్రూప్-2 ఫలితాలలో ఎక్సైజ్ ఎస్సైగా ప్రభంజనం సృష్టించి వనపర్తి జిల్లాలోని అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచారు. ఈ ఉద్యోగం సాధించినందుకు కుటుంబ సభ్యులైన తల్లిదండ్రులు కుమ్మరి లక్ష్మన్న అన్నయ్యలు కుమ్మరి రాజు, మచ్చేందర్, గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## మాణిక్యారంలో ఐద్వా బతుకమ్మ సంబురాలు

- ఐక్యతకు చిహ్నం బతుకమ్మ

**టీ మీడియా, సెప్టెంబర్ 28, సింగరేణి (కారేపల్లి):**

కారేపల్లి మండలం మాణిక్యారంలో ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను జరిపారు. మనువాదాన్ని వ్యతిరేకిద్దాం... మహిళ హక్కులపై పోరాడుదాం.. అంటూ బతుకమ్మ సంబురాలను జరిపారు. మహిళలు బతుకమ్మలను పేర్చి గ్రామకూడలీలో ఉంచి పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ సంబురాలు జరిపారు. ఈసందర్భంగా ఐద్వా మండలకార్యదర్శి కే.ఉమావతి మాట్లాడుతూ మహిళ ఐక్యతకు చిహ్నం బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో బతుకమ్మ కులమతాలకు అతీతంగా ప్రజలకు ఐక్యం చేసిన పండుగని అన్నారు. ఆదే స్ఫూర్తితో నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షత, వేధింపులపై పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు మేకల స్వరూప, పోతర్ల సునిత, రేపాకుల సుగుణమ్మ, బూసరాజు నాగమణి, వల్లపు వీరమ్మ, రాజమ్మ, సక్కుబాయి, రమ్య, మౌనిక, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలపైకేసులు సమంజసం కాదు

- రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంతి కుమార్

**టీ మీడియా ,సెప్టెంబర్ 28, ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సందర్శించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంత కుమార్.ఈనెల 4వ తారీకు హిందువుల ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో అన్ని పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు పాల్గొంటే కేవలం బిజెపి నాయకులపై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంత కుమార్.బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆత్మకూరు పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ను చేరుకొని అక్కడ సిఐ టీ శివ కుమార్ తో కేసుకు సంబంధించిన పూర్వ పార వివరాలను తెలుసుకొని శాంతియుతంగా ఉన్న ఈ ప్రాంతంలో కమ్యూనల్ ఇషళ్య అయ్యే విధంగా ఎలాంటి కార్యక్రమాలు బిజెపి కార్యకర్తలు చేయలేదు అయినప్పటికీ బీజేపీ కార్యకర్తలపై నాన్ బేలబుల్ సెక్షన్స్ పెట్టి కేసులు ఎలా చేస్తారని సిఐ ని ప్రశ్నించారు అక్కడ ధర్నా నిర్వహించిన వారు ప్రభుత్వ ఆస్తులకు గాని ఇతరులకు గాని ఎలాంటి నష్టం కలిగించలేదు ఒక మంచి ఉద్దేశంతో శాంతియుతంగా నిరసన తెలియజేసిన వారి పై నాన్ బేలబుల్ సెక్షన్స్ ఎలా పెడతారని, ముందుగా కాషాయం జండాల పక్కన రాత్రికి రాత్రే ముస్లింలు గ్రీన్ కలర్ జండాలు పడుతుంటే పోలీస్ యంత్రాంగం ఆపకుండా ఏం చేసిందని, వారు ఎవరి అండతో ఎవరి అనుమతితో జండాలు కట్టారని ప్రశ్నించారు. జరిగిన సంఘటనలో నిరపరాదులైన చదువుకునే బిజెపి కార్యకర్తలు కేసు చేయడం సమంజసం కాదని వారిపై చేసిన కేసులను వెంటనే ఎత్తేయాలని సిఐ కి సూచించారు. తదుపరి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇచ్చి రాష్ట్ర బిజెపి పార్టీ మీకు అండగా ఉంటుందని ఎవరు అధైర్యం పడాల్సిన అవసరం లేదని తెలియజేయడం జరిగింది. మండల అధ్యక్షుడు భూపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు ముదిరాజ్ , రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ , ప్రధాన కార్యదర్శులు ఎల్లన్న, రాఘవేందర్, , కార్యదర్శి నరేష్ ,సీనియర్ నాయకులు తమ్మలి విజయ్ ,మండ్ల సూరి , కే ఆనంద్, సహదేవ్ , అశోక్ నందా, అరవింద్ , భూత అధ్యక్షులు శ్రీను,బాల్ వీర్, భాస్కర్, రాఘవేందర్ రెడ్డి, అపరాల శీను, సీనియర్ నాయకులు కార్యకర్తలు యువకులు గణేష్ కుమార్, సాయి, అరుణ్, శివ, మహేష్, అనిల్ కుమార్, సంజయ్ కుమార్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**టీ మీడియా ,సెప్టెంబర్ 28 ,దేవరకద్ర:**




మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన దేవరకద్ర మాజీ ఎంపిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమ్మిగారి వెంకటేష్, బలుసు పల్లి మాజీ సర్పంచ్ శంకర్ , బలుసు పల్లి మాజీ ఉపసర్పంచ్ తిరుపతయ్య, మాజీ వార్డ్ మెంబర్ లు బాలరాజు, జి. ఆంజనేయులు, సోల ఆంజనేయులు, శాలి వీరాంజనేయులు, దాసరి లక్ష్మణ్ గారితో పాటు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు నేడు దేవరకద్ర మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలు, ముఖ్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ, ఎన్నో ప్రతిష్టాపకమైన సంస్థలను దేవరకద్ర నియోజకవర్గం లో స్థాపిస్తూ, నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ నాయకత్వాన్ని మెచ్చి, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, కమిషన్లు వచ్చే పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులను చేయలేదని పేర్కొన్నారు.ఇవ్వలేదని, మన ప్రభుత్వం దేవరకద్ర పట్టణంలో 71 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని తెలిపారు.

## స్థానిక రిజర్వేషన్లలో అన్యాయంపై ఎమ్మెల్యేకు వినతి

**టీ మీడియా, సెప్టెంబర్ 28, సింగరేణి (కారేపల్లి):**



స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీలకు అన్యాయం జరిగిందని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లికి వచ్చిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. సింగరేణి మంథలంలో అధికంగా ఎస్సీ జనాభా ఉన్న సింగరేణి పంచాయతీలో ఉన్న రెండు ఎంపీటీసీ స్థానాలలో ఒకటి కూడా కేటాయించలేదని వినతిలో తెలిపారు. గడిచిన 10 ఏండ్లలో ఎస్సీలకు ఒక సీటు కూడా కేటాయించలేదన్నారు. ఈ సారి కూడా ఎస్టీలకు ప్రాతినిధ్యం దక్కక పోవటం ఎస్సీలను అవమానించటమేనన్నారు. సింగరేణి ఎంపీటీసీ స్థానాలలో ఒక ఎంపీటీసీని ఎస్సీలకు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎస్సీలకు న్యాయం చేయటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదర్ల రాములు, తలారి చంద్రప్రకాష్, ఆదెర్ల శంకర్రావు, మండల కన్వీనర్ భోగిళ్ళ వెంకటేశ్వర్లు, సోమందల నాగరాజు, ఆదేర్ల రామారావు, పిట్టల నాగరాజు, సోమందుల రాములు, మేదరి వీర ప్రతాప్, తడికమల్ల నరేష్, తోగర హరీష్, నందనూరి సురేష్, కొమ్ము ఉపేందర్, వేమూరి థామస్, భయ్యా నాగేశ్వరరావు, చీకుర్తి రవీందర్, మేదరి రాజా, గంపల వేణు తదితరులు పాల్గొన్నారు.



## నవరాత్రుల ఉత్సవాలల్లో ఐఎంఏ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్

**టీ మీడియా,సెప్టెంబర్ 28,ఎండపల్లి:**

కొండాపూర్ గ్రామంలో లెజెండ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలల్లో భాగంగా కొండాపూర్ వాస్తవ్యులు అయిన డాక్టర్ గురువారెడ్డి శిరీష దంపతులు ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ. గ్రామస్థులు అందరికి అమ్మవారి కరుణ కటాక్షంబులుఆయూరారోగ్యాలతో ఎల్లవేళలాసుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ ఉమ్మడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ డి రాజిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ మన్నె జితేందర్ గుమ్మడిలక్ష్మీనారాయణ పవన్ దేవేందర్ మన్నే సత్తయ్య శ్రీహరి సురేష్ శంకరయ్య లెజెండ్ యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ జయంతి

**టీ మీడియా,సెప్టెంబర్ 28, ఎండపల్లి:**

వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్వతంత్ర సమరయోధుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ. దేశభక్తి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన భగత్ సింగ్ భారత యువతకు నిత్య ప్రేరణ అని ఆయన కలలు కన్నా సమాజ నిర్మాణానికి భావితరంకృషిచేయాలి అనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడుదాసరినగేష్, ఉపాధ్యక్షడుబొంగా నితిరుపతి, రవి,చంద్రయ్య, రాజేశం,స్వామి, ప్రశాంత్, సంతోష్, కుమార్ పాల్గొన్నారు.

## ఎఐఎస్ ఎస్‌బీ ఎమ్ఎస్ జిల్లా కార్యదర్శిగా బెత్తపు శ్రీజ లక్ష్మీరాజం

**టీ మీడియా,సెప్టెంబర్ 28,ఎండపల్లి:**



ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా ఉమ్మడివెల్గటూర్ మండల ఇంచార్జ్ గా మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన సామాజిక సేవకురాలు బెత్తపు శ్రీజ లక్ష్మీరాజంనియమితులయ్యారు. ఈ సందర్భంగా బెత్తపు శ్రీజ మాట్లాడుతూ.. మహాత్మజ్యోతిరావుపూలే ఆశయాలు, బాబాసాహెబ్ అంబేద్కర్ కొమరం భీమ్,అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో నిబిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీలను చైతన్య పరుస్తూ, మహనీయులఆశయాలకు అనుగుణంగా సేవలు చేస్తానని తెలిపారు. తనను ఆల్ ఇండియా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీసంక్షేమసంఘంజగిత్యాల జిల్లాకార్యదర్శిగా ఉమ్మడి వెల్గటూర్మండల ఇన్చార్జిగానియమించి నందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్తవిజయభాస్కర్కి, జిల్లా కార్యవర్గానికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

## పూజల్లో పాల్గొన్న బొంగునూరి కిషోర్ రెడ్డి


**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28, మేడ్చల్:**



దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శోభాయమానంగా జరుగుతున్న దుర్గామాత పూజా కార్యక్రమాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఆయన 128, 129, 130 డివిజన్ పరిధిలోని వల్లభాయ్ పటేల్ నగర్, సూరారం తెలుగు తల్లి నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలు, ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి అర్చనలు చేసి, శక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీర్వాదం అందరికీ లభించాలని ఆకాంక్షించారు.ప్రతి మండపంలో స్థానిక భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనగా, బొంగునూరి కిషోర్ రెడ్డి వారితో కలసి భక్తిశ్రద్ధలతో దర్శనాలు చేశారు. పండుగ శోభను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “దేవి శరన్నవరాత్రులు మన సమాజానికి ఐకమత్యం, శక్తి, స్ఫూర్తి ఇచ్చే పండుగ. అమ్మవారి ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను” అని అన్నారు.ఈ సందర్శనలో మాజీ సర్పంచ్ కావాలి గణేష్ నరసింహ రెడ్డి శ్రీశైలం యాదవ్ గజ్జ జగన్ ముదిరాజ్ మహేష్కాంగ్రెస్ స్థానిక నాయకులు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

## విద్యుద్ఘాతంతో గేదె మృతి

**టీ మీడియా, సెప్టెంబర్ 28, సింగరేణి (కారేపల్లి):**



విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం విశ్వనాథపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. విశ్వనాథపల్లికి చెందిన దొంతు దాసు తన పాడి గేదె ను ఆదివారం మేతకు గ్రామ సమీపంలోని సుబాబుల్ తోటకు తీసుకెళ్లాడు. సుబాబుల్ తోటలో వ్యవసాయ బావులకు వెళ్ళు విద్యుత్ లైన్ వైరు తెగి నెలపై పడి ఉంది. మేతకు వెళ్ళిన గేదె ఆ విద్యుత్ వైరు తాకి అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన రైతు దాసు వెంటనే గ్రామస్తులకు తెల్పటంతో ఆ లైన్ విద్యుత్ ని నిలిపివేశారు. దీనికి సంబంధించి బాధిత రైతు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు.



## మరమ్మతులు చేయాలంటూ నేడు 'మహా పాదయాత్ర'

- ప్రజా పోరాటాలతోనే పాలకుల మెడలు వంచుతాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ

**టి మీడియా, సెప్టెంబర్ 28, భద్రాచలం**

రహదారుల అభివృద్ధే లక్ష్యంగా సీపీఐ (ఎం) పోరుబాట పట్టింది. ఇసుక లారీల రాకపోకలతో ధ్వంసమైన భద్రా చలం-వెంకటాపురం ప్రధాన రహదారిని మరమ్మతులు చేయాలంటూ నేడు మహా పాదయాత్ర నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. మహా పాదయాత్ర పై నవతెలంగాణతో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడారు. భద్రాచలం మొదలు చర్ల, వెంకటపురం వరకూ సుమారు 100 కిమీ మేర ఇసుక లారీల రాకపోకలతో రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోయింది. ఈ రహదారి గుండా ప్రజలు రాకపోకలు సాగించాలంటే నానా అవస్థలు పడుతున్నారు. రహదారికి మరమ్మతులు చేపట్టాలని పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ పాలక ప్రభుత్వాలకు గాని, స్థానిక ప్రతినిధులకు గాని చీమ కుట్టినట్లుగా లేదని ఆయన ఆరోపించారు. ధ్వంసమైన రహదారులతో ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్న తమకేమీ తెలియదు అన్నట్లుగా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. ప్రజా పోరాటాలతోనే పాలకుల మెడలు వంచాలనే లక్ష్యంతో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల సీపీఐ(ఎం) మండల కమిటీల ఆధ్వర్యంలో పాలకులకు కనువిప్పు కలిగించేందుకు ప్రతిష్టత్మకంగా మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు ములకపాడు నుండి మహా పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. ఈ పాదయాత్రకు తాను రథసారధిగా వ్యవహరించడం జరుగు తుందన్నారు. ములకపాడు నుండి ప్రారంభమయ్యే మహా పాదయాత్ర భద్రాచలం వరకు కొనసాగుతుందన్నారు. సబ్ కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ధ్వంసమైన రహదారి మరమ్మతుల కోసం నిర్వహించే మహా పాదయాత్రకు పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొని మద్దతు సంఘీభావాన్ని తెలియజేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### మహాపాదయాత్రను జయప్రదం చేయండి : పుల్లయ్య

ఇసుక లారీల రాకపోకలతో ధ్వంసమైన భద్రాచలం-వెంకటాపురం రహదారికి మరమ్మతులు చేపట్టాలంటూ నేడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మారాయిగూడెం గ్రామంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహా పాదయాత్రలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ రథసారధిగా పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు వ్యవహరించనున్నట్టు తెలిపారు. పార్టీ జిల్లా నాయకులు మాజీ డిసిసిబి చైర్మెన్ యలమంచి రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, జిల్లా నాయకులు ఎంబి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, గడ్డం స్వామి, మర్మం చంద్రయ్య, బండారు శరత్ బాబు, కొర్సా చిలకమ్మ, సున్నం గంగ, మచ్చా రామారావు పాల్గొంటారని ఆయన తెలిపారు. జనరల్ బాడీ సమావేశంలో పార్టీ నాయకులు కూరం వీరభద్రం, వీర్రాజు, జోగారావు , సున్నం వెంకటేశ్వర్లు, రాంబాబు, వరస మల్లేష్, కారం సందీప్, సురేష్, గణేష్, కారం వెంకటేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఐద్వా ఆధ్వర్యంలో కూలీ లైన్‌లో బతుకమ్మ ఆటపాట

- ఈ సాంప్రదాయం ఇలాగే కొనసాగించాలి
- ఐద్వా పట్టణ నాయకులు విజ్ఞప్తి

**టి మీడియా, సెప్టెంబర్ 28, కొత్తగూడెం**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఆటపాట ఐద్వా టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇల్లంగి మీన అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ, అధ్యక్ష కార్యదర్శులు అన్నవరపు ఇందిరా, సందకూరి లక్ష్మి మాట్లాడుతూ బతకమ్మ ఆట గతంలో పొద్దున్నే లేచి తంగేడు పువ్వు, గొలుగు పువ్వు, గుమ్మడి పువ్వు, అన్ని రకాల పువ్వులతో గౌరమ్మని పెట్టి, అలుకు జల్లి, ముగ్గు వేసి బతకమ్మలు ఆడేవారని తెలిపారు. కానీ, అలాంటి సాంప్రదాయం ఇప్పుడు అంతరించి పోతుందని, ఇప్పటి ప్రభుత్వాలు బతుకమ్మ ఆట అంటే ప్లాస్టిక్ పూలతో ఆడిపించటం జరుగుతుందని తెలిపారు. ఈ మూడు, నాలుగు రోజులు, మహిళలతో పేరుకి బతకమ్మ ఆట ఆడిపిస్తున్న పరిస్థితి మనం చూస్తూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్, నిత్యవసర సరుకులు పెంచడంతో ధరలు ఆకాశాన్ని అంటాయని, మధ్య తరగతి మహిళలకు ఇల్లు గడపడం ఇబ్బందిగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.2,500లు ఇస్తానని ఇంతవరకు వారి ఖాతాలో జమ చేయలేదని విమర్శించారు. బతకమ్మ ఆటలంటే ప్లాస్టిక్ పూలతో ఆటలాడటం కాదని మహిళల మనోభావాలతో ఆటలాడుకోవద్దని తెలిపారు. మనువాదాన్ని వ్యతిరేకిద్దాం.... మహిళలకు ముందుకు సాగుదాం.... ఊరు వాడ బతుకమ్మ ఆడుదాం.... అనే నినాదంతో మహిళలందరూ ఐక్యంగా బతకమ్మలాడాలన్నారు. ఈ సాంప్రదాయాలు మర్చిపోకుండా మనం బతకమ్మలు ఆడాలని మహిళలకి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు సంధ్యా, భావన, కుమారి, లక్ష్మీ, సత్యమ్మ, సత్యవతి, ప్రమీల, విజయలక్ష్మి, స్వరాజ్యం, హేమ, దివ్య, ధరణి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# బటన్ కెమెరా, బ్లూటూత్ సాయం

## సెక్రటేరియట్ పరీక్షల్లో హైటెక్ చీటింగ్

**టి మీడియా, సెప్టెంబర్ 28,ఎర్నాకులం :**

కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సెక్రటేరియట్? అసిస్టెంట్? పరీక్షల్లో హైటెక్? చీటింగ్?కు పాల్పడ్డాడు ఓ అభ్యర్థి. కన్నూర్?లోని పెరలసెర్రీకి చెందిన ఎన్?పీ మహ్మద్? సహద్? అడ్వాన్స్?డ్? టెక్నాలజీని ఉపయోగించాడు. బటన్ కెమెరాతో పాటు బ్లూటూత్? ఉపయోగించి స్నేహితుడి ద్వారా లైవ్?లో సమాధానాలు తెలుసుకుని పరీక్ష రాశాడు. ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష ప్రారంభం కాగా, సహద్? ప్రవర్తన అనుమానంగా కనిపించింది. ఈ క్రమంలోనే పీఎస్?సీ విజిలెన్స్? తనిఖీ చేయగా అసలు విషయం బయటపడింది. దీంతో సహద్?ను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఇంతకుముందు పరీక్షలపైన దర్యాప్తు క్రమంలోనే సహద్ ఇంతకుముందు రాసిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలపైన దర్యాప్తు



చేపట్టారు. ఆగస్టు 30న సహద్ రాసిన ఎస్?ఐ పరీక్ష సహా మరో నాలుగు ఎగ్జామ్?లపైనా దర్యాప్తు చేయనున్నారు. ఇలానే ఇంతకుముందు రాసిన పరీక్షల్లోనూ ఛీటింగ్?కు పాల్పడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సహద్?కు సహకరించిన వారిని గుర్తించేందుకు గాలింపు చేపట్టినట్లు తెలిపారు. ఒకవేళ దోషిగా తేలితే ఇకపై జరగబోయే పీఎస్?సీ పరీక్షలు రాయకుండా పదేళ్ల పాటు బ్యాన్ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో పాటు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. అంతకుముందు కూడా కేరళలో ఇలాంటి హైటెక్? కాపీయింగ్? బయటపడింది. ఇస్రో ఉద్యోగాల కోసం నిర్వహించిన పరీక్షల చీటింగ్?కు పాల్పడ్డారు. 'విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం' (వీఎస్ఎస్సీ)లో సాంకేతిక పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి చీటింగ్ చేశారు కొందరు అభ్యర్థులు. ఇందుకోసం ఉపయోగించిన ఎలక్ట్రానిక్ వస్తువు ఏ బ్రాండ్?కు చెందినవి కావని, ప్రత్యేకంగా ఓ ఎలక్ట్రానిక్ వస్తువును రూపొందించనట్లు వెల్లడించారు. కెమెరా లెన్స్?లు కనపడకుండా ఉండేలా దుస్తులను కుట్టించారు. బటన్‌లో పెట్టిన కెమెరాలతో ప్రశ్నలను స్కాన్ చేసి ఎక్కడికో పంపించి, చెవిలో అమర్చుకున్న పరికరంతో సమాధానాలు విని పరీక్షలు రాశారని అధికారులు తెలిపారు. హైటెక్ కాపీయింగ్?కు పాల్పడిన వారిని గమనిస్తే తొలిసారి చేసిన వాళ్లు కాదని, ఇప్పటికే అనేక సార్లు చేసినట్లు అర్థం అవుతోందని పేర్కొన్నారు. ఆ పరికరాలను స్వాధీనం చేసుకున్న అధికారులు ఫోరెన్సిక్ పరీక్షకు పంపించి దర్యాప్తు చేపట్టారు.



## మహిళల హక్కుల కోసం పోరాటాలు ఉధృతం చేయాలి

- ఐద్వా జిల్లా నాయకులు మచ్చా మణి, గుడిమెట్ల రజిత

**వైరా :** మహిళల హక్కులు, భద్రత కోసం పోరాటాలు ఉధృతం చేయాలని ఐద్వా జిల్లా నాయకులు మచ్చా మణి, గుడిమెట్ల రజిత అన్నారు. ఐద్వా వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని రేచర్ల బజార్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చా మణి, గుడిమెట్ల రజిత మాట్లాడుతూ మన దేశంలో బిజెపి ప్రభుత్వం మహిళలను వంటింటికి పరిమితం చేసే మనువాదాన్ని ముందుకు తెస్తుందని, బిజెపి అవలంభిస్తున్న మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకిద్దాం అన్నారు. బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ప్రతిరోజు ఏదో ఒకచోట అత్యాచారాలు జరుగుతున్నాయని వీటికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని, మహిళల చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి, నాయకులు చావా కళావతి, తాటి కృష్ణకుమారి, తోట పద్మావతి, రామ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు

## - రెండో ప్రమాద హెచ్చరిక జారీ

**టి మీడియా, సెప్టెంబర్ 28, విజయవాడ**

ఎగువన కురిసిన వర్షాలతో కృష్ణానదికి భారీగా వరద వచ్చి చేరుతోంది. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉద్ధృతి పెరగడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద కొనసాగుతున్న వేళ లంక గ్రామాల ప్రజలను జలవనరులశాఖ అధికారులు అప్రమత్తం చేశారు. అప్రమత్తం చేసిన అధికారులు: ప్రకాశం బ్యారేజీకి పులిచింతల నుంచి 6 లక్షల మేర వర్షపు నీరు రావటంతో కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. బ్యారేజీలోని 69 గేట్లను పూర్తి స్థాయిలో ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజీ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఆరు లక్షల 42 వేల క్యూసెక్కులుగా ఉంది. ఇప్పటికే నది తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన జలవనరుల శాఖ అధికారులు అటువైపు వెళ్లకూడదని ఆదేశాలు జారీ చేశారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఎగువ కురిసిన భారీ వర్షాలతో కృష్ణా నదికి వరద ప్రవాహం పెరిగింది. ఎన్టీఆర్ జిల్లా నదీ పరివాహక ప్రాంతవాసులు నదిలో ప్రయాణించడం, ఈతకు వెళ్లడం, చేపల పట్టడం చేయకూడదని అధికారులు అప్రమత్తం చేశారు. వైరా, కట్టలేరు వరద కూడా కృష్ణా నదికి చేరుతుంది. బాపట్ల జిల్లా కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోనే కృష్ణా నది ఒడ్డున ఉన్న లంక గ్రామాల్లోని పంట పొలాలు నీట మునిగాయి. 18 లంక గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు, ఇటుక బట్టీలు, పశువుల పాకలు, పశు గ్రాసాలు పూర్తిగా నీట మునిగాయి. పశువులకు పునరావాసాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని రైతులు అభిప్రాయడ్డారు. గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలోని కృష్ణా నది పరివాహక వరద ముంపు ప్రాంతాలలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. బొమ్మువానిపాలెంలో వరద పరిస్థితిని పరిశీలించారు. ముందస్తు జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. ప్రకాశం బ్యారేజీ వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. కరకట్టకు మరమ్మతులు చేపట్టి వచ్చే జనవరి నాటికి అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.

**శ్రీశైలంలో భారీ వరద**

శైలం జలాశయానికి భారీ వరద కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద మరింత పెరుగుతోంది. దీంతో పది గేట్లను 23 అడుగులు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో 5,93,680 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నుంచి 5,87,049 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 5,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి




35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 29,444 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తం 10 స్పిల్ వే గేట్లను 23 అడుగులు ఎత్తి 5,17,290 క్యూసెక్కులు నాగార్జునసాగర్ కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.50 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 202.04 టీఎంసీలుగా కొనసాగుతోంది.

# బతుకమ్మకుంటను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా, సెప్టెంబర్ 28, హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పునరుద్దరించిన బతుకమ్మ కుంట చెరువును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. గత కొన్నేళ్లుగా కబ్జాకు గురైన బతుకమ్మ కుంటను స్వాధీనం చేసుకున్న హైడ్రా.. సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడంతో బతుకమ్మకుంటా మళ్లీ తిరిగి ప్రాణం పోసుకుంది. దసరా నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా ఆదివారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మకుంటను ప్రారంభించారు. నిజానికి ఈ నెల 26నే బతుకమ్మకుంటను ప్రారంభించాల్సి ఉండగా భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా దాన్ని వాయిదా వేశారు. కొన్ని ఏళ్లుగా సగానికిపైగా బతుకమ్మ కుంటను కబ్జా కోరులు ఆక్రమించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏర్పాటు చేసిన హైడ్రా.. చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపింది. ఈ క్రమంలో ఆక్రమణకు గురైన బతుకమ్మకుంటను సైతం



స్వాధీనం చేసుకున్న హైడ్రా.. ప్రభుత్వ ఆదేశంతో 7కోట్ల40 లక్షల రూపాయలతో బతుకమ్మ కుంటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. ఇందులో భాగంగా మొత్తం 5 ఎకరాల 15 గుంటల స్థలంలో బతుకమ్మ కుంట పేరుతో వర్టికల్?గార్డెన్ ప్రభుత్వం?ఏర్పాటు చేసింది. గత కొన్నేళ్లుగా ఎందుకు పనికి రాకుండా ఉన్న ఈ బతుకమ్మకుంట చెరువు ప్రస్తుతం హైడ్రా పునుద్దరణ తర్వాత జనాలను ఆకర్షిస్తోంది.

## కనికరం కరవు

గడుస్తున్నా ఇప్పటికీ కొన్ని మార్గాల్లో భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పర్యటన సందర్భంగా అందరినీ ఆదుకుంటానని హామీ ఇచ్చారు. మరో 15 రోజుల్లో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని అన్నారు. ఉమ్మడి నిజామాబాద్? జిల్లా ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించాలని ఇన్?ఛార్జి మంత్రి సీతక్కకు సూచించారు. ఇంతవరకూ అవి అమలు కాలేదు.

**రోడ్ల మరమ్మతులకు రూ.171 కోట్లు అవసరం**

సీఎం పరిశీలించిన లింగంపేట మండలం ఖుర్దు వంతెనపై కేవలం బైక్?లు, ఆటోలు మాత్రమే వెళ్తున్నాయి. ఆ వంతనపై ఇప్పటికీ కూడా బస్సులు, పెద్ద వాహనాలు తిరగడం లేదు. జిల్లాలోని ఆర్?అండ్?బీ రోడ్ల శాశ్వత మరమ్మతు చేయడాని సుమారుగా రూ.171 కోట్లు అవసరం ఉంటుంది. పంచాయతీరాజ్? శాఖకు సంబంధించిన పనులకు రూ.60 కోట్లు అవసరం.

**ప్రభుత్వమే ఆదుకోవాలి**

ఎనిమిది ఎకరాల్లో నాట్లు వేశామని నాగిరెడ్డిపేట మండలం బంజారాతండావాసి ముడేరు నరేశ్ అన్నారు. పంటకోసం ఎకరానికి రూ.25 వేలు వరకు పెట్టుబడి పేట్టామని అయితే ఒక్కసారిగా వరదల కారణంగా పంటంతా నీట మునిగిందని తెలిపారు. వరద బారిన పడ్డ రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పింది. అయినా ఇంత వరకు ఏమీ ఇవ్వలేదని చెప్పారు. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని కోరారు.

# కార్పొరేషన్‌లో కలిశాక అభివృద్ధి శూన్యం

- శివారు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, నున్నా

**టి మీడియా, సెప్టెంబర్ 28, ఖమ్మం**

1997 నుంచి 2012 వరకు ఖానాపురం హవేలీ పంచాయతీగా ఉన్నప్పుడు సీపీఐ(ఎం) పాలనలో మాత్రమే అభివృద్ధి జరిగిందని, ఆ తర్వాత ఖమ్మం మున్సిపాలిటీలో విలీనం చేసిన తర్వాత ఖానాపురం హవేలీ ప్రాంతంలో ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని, ముఖ్యంగా ఖానాపురం హవేలీలో టేకులపల్లి ప్రాంతం ఏడో డివిజన్‌లో మారుమూల గ్రామాల్లో జరిగినా అభివృద్ధి కూడా ఇక్కడ జరగలేదని దీనికి కారణం స్థానిక కార్పొరేటర్ అసమర్థత, అధికారుల నిర్లక్ష్యం మాత్రమేనని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు ఘాటుగా విమర్శించారు. ఆదివారం ఖమ్మం కార్పొరేషన్‌లోని ఏడో డివిజన్ పరిధిలో గల ఖానాపురం టేకులపల్లి లక్ష్మీ నగర్ శ్రీకృష్ణ నగర్ ప్రాంతాల్లో ఉన్న స్థానిక సమస్యలను అధ్యయనం చేయడం కోసం సీపీఐ(ఎం) పాదయాత్ర చేపట్టడం జరిగింది. ఈ పాదయాత్రలో పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు, అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఖానాపురం హవేలీ పంచాయతీ పార్టీ ఆధీనంలో ఉన్నప్పుడు ఎలాంటి అవినీతికి తావు లేకుండా అక్రమాలకు పాల్పడకుండా చేసిన అభివృద్ధి నేటికీ ఆదర్శంగా ఉందని, అప్పుడు వేసిన రోడ్లు అప్పుడు కట్టిన డ్రైనేజీలు మాత్రమే ఇప్పటివరకు పటిష్టంగా ఉన్నాయని అన్నారు. ఇటీవల కాలంలో మున్సిపాలిటీగా కలిసినప్పుడు




జరిగిన అభివృద్ధి కూడా నాసిరకమైన రోడ్లు, డ్రయినేజీలు వేసిన సంవత్సరానికే శిథిలమవడం చూసామని ఇదే సీపీఐ(ఎం) పార్టీ పాలనకు ఇతర బూర్జువా పార్టీల పాలనకు ఉన్న తేడా అని వారన్నారు. ఖానాపురం హవేలీ ప్రాంతంలో అడుగడుగున సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని అన్నారు. డ్రయినేజీ వ్యవస్థ లేక ఎక్కడికి అక్కడ మురుగునీరు చేరి, చెత్తాచెదారం పేరుకుపోయి ఇక్కడ ప్రజలకు ఎంతో అసౌకర్యంగా ఉందని, ఇప్పటికైనా ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్, మేయర్ స్పందించి ఈ ప్రాంతంలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఖమ్మం మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని వారు కోరారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందని ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఎంతోమంది పేదలు ఇందిరమ్మ ఇళ్ల కోసం, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ల కోసం, రేషన్ కార్డుల కోసం, నిరుద్యోగ భృతి కోసం, మహిళలకు ఇస్తానన్న 2500 కోసం ఎదురుచూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టేకులపల్లిలో గోశాల ప్రాంతంలో మట్టి రోడ్లన్నీ గుంతలుగా ఏర్పడి వర్షపు నీరు చేరి ప్రజల రవాణాకు తీవ్ర అసౌకర్యంగా ఉందని వెంటనే ఖానాపురం టేకులపల్లి ప్రాంతంలో ఉన్న మట్టి రోడ్లన్నీ సీసీ రోడ్లుగా నిర్మించాలని, శ్రీకృష్ణ నగర్, లక్ష్మీ నగర్ ప్రాంతాల్లో డ్రయినేజీలు నిర్మించాలని అలాగే ఎన్ఎస్పి కెనాల్ పై 28వ నంబర్ వద్ద బ్రిడ్జి నిర్మించాలని, ఖానాపురం, టేకులపల్లి స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని కోరారు. శ్రీకృష్ణ నగర్‌లో రోడ్లపై ట్రాన్స్ఫార్మర్‌ను, నిరుపయోగంగా ఉన్న కరెంటు స్తంభాలను వెంటనే తొలగించాలని, కొత్తగా నిర్మించిన పశు వైద్యశాలలో డాక్టర్‌ను, సిబ్బందిని నియమించి దాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, పొడపట్ల సుదర్శన్, ఎస్కే హిమాం, హవేలీ నాయకులు గాలి అంజయ్య, జట్ల ఆనందరావు, తోట నాగరాజు, కుర్రి వెంకటస్వామి, సత్తెనపల్లి శ్రీను, తిప్పర్తి నరసింహారావు, దంతాల నరసింహారావు, పందుల నాగమణి, తాళ్లపూడి మంగమ్మ, చిలకల వెంకటేశ్వర్లు, ధనియాకుల నాగేశ్వరరావు, నెల్లుట్ల వెంకన్న,కుర్రి రవి, తాత తిలక్నాథ్, బోడేపూడి వీరభద్రరావు, వెంకటేశ్వరరావు, నర్వనేని పురుషోత్తమరావు, బొగ్గరపు పాపారావు, వేదగిరి మురహరి, దొంతెనబోయిన వినోద్, రామాచారి, గోరంట్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.